# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 70    ప్రకాశం, మంగళవారం 09- 12 - 2025    పేజీలు : 4    వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## సైబర్ మోసాలతో అప్రమత్తం

### కొమరోలు ఎస్సై జె.నాగరాజు




**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....**కొమరోలు మండలంలోని సైబర్ మోసాలతో పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తం ఉండాలని కొమరోలు ఎస్సై. జె నాగరాజు తెలిపారు. పోలీసులు వీడియో కాల్స్ ద్వారా విచారణ చేయడం, వీడియో కాల్స్ ద్వారా డబ్బు, వ్యక్తిగత వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. డిజిటల్ అరెస్టు అనేది లేనేలేదని అలాంటి కాల్స్ వచ్చినప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. ప్రజలు మోసాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పలుమార్లు సూచించారని ఎస్సై తెలిపారు.....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** ప్రకాశం జిల్లాలోని ఒంగోలు మరియు గిద్దలూరులో గల బాల సదన్ లలో నమోదుచేసుకున్న అనాధ బాలికలకు అమృత హెల్త్ స్కీం ద్వారా ప్రైవేట్ ఎన్టీఆర్ వైద్యసేవ కలిగిన నెట్వర్క్ హాస్పిటల్స్ నందు ఉచితంగా వైద్యసేవలు పొందడానికి తగిన హెల్త్ కార్డులను సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా అందచేశారు. బాల సదన్ నిర్వాహకులు ఈ బాలికలలో ఏదయినా అనారోగ్య సమస్యలు గుర్తుంచినట్లయితే వెంటనే ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్స్ నందు చూపించి తగిన వైద్యం ఉచితంగా పొందవలసిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ హేమంత్, ఐ సి డి ఎస్ పీడీ శ్రీమతి సువర్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ దినేష్ కుమార్, బాలసదన్ నిర్వాహకులు , బాలికలు తదితరులు పాల్గొన్నారు.....



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా ....**మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో విద్యావంతులు మరియు మేధావుల వేదికలో కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లాగా దర్శిని కలపకుండా మార్కాపురం జిల్లా కేంద్రంగా గిద్దలూరు కనిగిరి ఎర్రగొండపాలెం జిల్లాగా ప్రకటించటం చాలా బాధాకరమని మార్కాపురం గిద్దలూరు ఎర్రగొండపాలెం పరిసర ప్రాంతాలలో అటవీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని మార్కాపురం ఆర్థిక వనరులు లేవని అదే దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో కలిపి నట్లయితే దొనకొండ లో 56 000 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశ్రమల గాను ఉపయోగించ గలిగితే ఆర్థిక వనరులు అందుతాయని దర్శి నియోజకవర్గ నుంచి వ్యవసాయానికి కూలి పనులకు మార్కాపురం వలస వస్తున్నందున దర్శి నియోజకవర్గాన్ని దొనకొండ కురిచేడు తో పాటు దర్శిని మార్కాపురంలో కలపవలసింది గా సంతకాల సేకరణ చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు...

## వైభవంగా ఫేర్వెల్ వేడుకలు






**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,**పట్టణంలోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఐఐటి,మెడికల్ అకాడమీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్వెల్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి

ముఖ్యఅతిథిగా హాజరై బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూవిద్యార్థినీ,విద్యార్థులకు చక్కని విలువలతో కూడిన విద్య తో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పుతూ మా విద్యాసంస్థలు అభివృద్ధి చెందడానికి ఎల్లవేళలా కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి,ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి అనుగుణంగా చక్కటి విద్యను విద్యార్థులకు అందించడానికి,అలాగే జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు లు వారి విలువైన సందేశాలను, సూచనలను విద్యార్థులకు చక్కగా తెలియజేశారు.

అనంతరం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సన్మానించి,బహుమతులను అందజేశారు.గత విద్యా సంవత్సరంలో చదివి జాతీయస్థాయిలో అడ్వాన్స్ మెయిన్స్ ర్యాంకులు సాధించి ఐఐటి ఎన్ఐటి లలో సీట్లు పొందినవిద్యార్థినీ,విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయిలో ఎంపీసీ, బైపీసీ విభాగాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షావుల్ హమీద్,ఇర్ఫాన్,పొన్నగంటి వెంకటరావు,ఇంచార్జి వెంకారెడ్డి,తదితర ఉపాధ్యాయసిబ్బంది,కందుకూరు ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్స్,సిబ్బంది,డిగ్రీ కళాశాల సిబ్బంది, కనిగిరి కాలేజ్ డైరెక్టర్రాంబాబు,కనిగిరి కాలేజీ,స్కూల్. సిబ్బంది,తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఏఎంసి చైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా హరిబాబు భినందనలు ..

అభినందనలు ..

మిత్రులు, శ్రేయోభిలాషులు

ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరుల నేతృత్వంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పరంపర కొనసాగుతూనే ఉంది. ఇంకా అనేకమంది నామినేటెడ్ పదవుల కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తూ ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాలలో ఉన్న 217 వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్లను నియమించే ప్రక్రియ దాదాపుగా పూర్తి అయింది. అక్కడక్కడా కొన్ని నియామకాలు పెండింగ్ లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రాయలసీమ ప్రాంతానికి చెందిన నంద్యాల ఏ.ఎం.సి చైర్మన్ గుంటుపల్లి. హరిబాబును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన హరిబాబుకు నంద్యాల నియోజక వర్గంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. మృధు స్వభావి, స్నేహశీలి అయిన హరిబాబును నంద్యాల ఏ.ఎం.సి చైర్మన్ గా నియోజక వర్గ ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రస్తుత నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర న్యాయ శాఖ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ఎంపిక చేశారు.హరిబాబు వ్యక్తిత్వం అందరికీ ఆమోద యోగ్యం కావడంతో రాష్ట్ర టీడీపీ పెద్దల సూచనల మేరకు హరిబాబుకు ఈ సువర్ణ ఆవకాశాన్ని కల్పించారు. ఏ.ఎం.సి చైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గుంటుపల్లి హరిబాబును ఎంపిక చేయడం పట్ల నంద్యాల నియోజక వర్గం ప్రజలతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా, కందుకూరు లోని వివేకానంద బి.ఎడ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గుట్లపల్లి.వీర బాబు, కాపునాడు రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ డాక్టర్ మాల్యాద్రి నాయుడు, నెల్లూరు జిల్లా కాపు, బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ సుధా మాధవ్, జిల్లా ఉపాధ్యక్షురాలు శైలజా



నాయుడు, కందుకూరు నియోజక వర్గ కే.బి.ఎస్.ఎస్ మహిళా అధ్యక్షురాలు చదలవాడ.కామాక్షి నాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. మృధు స్వభావి అయినటువంటి హరిబాబుకు ఈ పదవిని కట్టబెట్టడం లో అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రులు నారా. లోకేష్, ఎన్.ఎం.డి.ఫరూక్, కింజరాపు.అచ్చెన్నాయుడు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా.శ్రీనివాస యాదవ్ తదితరులకు హరిబాబు శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఏ.ఎం.సి చైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికైన గుంటుపల్లి.హరిబాబు ఈ సందర్భన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు ఫరూక్, అచ్చెన్నాయుడు తదితరులను మర్యాద పూర్వకంగా కలుసుకొని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు.

## దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



**క్రైమ్ కౌంటర్ న్యూస్.** ఇటీవల ఏర్పడిన మార్కాపురం జిల్లా లో దొనకొండ కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి ఈ రోజు కలెక్టర్ నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ప్రకాశం జిల్లాలో దొనకొండ కురిచేడు మండలాలు ఉంటే అక్కడ ప్రజలకు కలిగే తీవ్ర నష్టాన్ని కలెక్టర్ కి వివరించడం జరిగింది

నియోజకవర్గంలో పెద్ద గ్రామ పంచాయతీలోని తీసుకొని మండలాలుగా ఏర్పాటు చేసి దర్శి నియోజకవర్గాన్ని అలాగే ప్రకాశం జిల్లాలో కొనసాగించాలని తెలియజేశారు

అలాగే నియోజకవర్గ అభివృద్ధి గురించి రోడ్ల దుస్థితి గురించి కలెక్టర్ కి ఎవర్నించి దర్శి అభివృద్ధికి త్వరితగతిన 500 కోట్లు విడుదల చేయాలని తెలియజేశారు

దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ గురించి కూడా గుర్తు చేయడం జరిగింది

నియోజకవర్గంలో ఉపాధి లేక వలసలు ఎక్కువైపోయాయి నిరుద్యోగ పెరిగిపోయింది అని తెలియజేశారు

ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల రైతులు ఎంతో నష్టపోయారు నష్టపరిహారం ఈరోజు కి అందలేదు అని గుర్తు చేయడం జరిగింది

## అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు







**క్రైమ్ కౌంటర్ న్యూస్...** అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించుట కొరకు మరియు రోజువారి వాడుకునే మందులను వారికి అందుబాటులోకి తీసుకురావాలని మంచి ఉద్దేశంతో అద్దంకిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏ ఆర్ టి సెంటర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంజూరు చేయటం జరిగిందని ఇది చాలా హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి అంకినీడు ప్రసాద్ (సి. ఎస్. డి ) పేర్కొన్నారు సోమవారం అద్దంకి కమ్యూనిటీ హెల్త్ లో ప్రారంభించబోయే ఏఆర్టి సెంటర్ గదులను పరిశీలించటం మరియు వసతులు పరిశీలన కొరకు అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించడం జరిగినది, జాయింట్ డైరెక్టర్ పి ఆకినీడు ప్రసాద్ మాట్లాడుతూ అద్దంకి పట్టణంలో ఏ. ఆర్. టి సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సుదూర ప్రాంతమైన ఒంగోలు కి వెళ్లి మందులు తెచ్చుకునేటటువంటి ఆవశ్యకత ఉండదని చాలామంది హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు దూర ప్రయాణం కారణంగా మందులు సక్రమంగా తెచ్చుకోకుండా ఏఆర్టి మందులు సక్రమంగా తెచ్చుకోకుండా మందులు మధ్యలోనే నిలిపివేయడం వలన వారిలో రోగ నిరోధక శక్తి తగ్గిపోయి వారు మరణాలు పాలవుతున్నారని, అందువలన ఇక్కడ ఎఆర్టి సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి వారి యొక్క రక్త పరీక్షలు చేసుకోవడం చాలా అవసరం ఉంది అని తద్వారా వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం ద్వారా వారికి ఏమైనా సుఖ వ్యాధులు గాని, మరి ఏమైనా ప్రాణాంతకమైన వ్యాధులు సోకినాయో తెలుసుకోవాలి వారి వ్యక్తిగత ఆరోగ్య స్థితి తెలుస్తుందని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధ్యతలు యొక్క వ్యక్తిగత గోప్యం చాలా అవసరమని వారి పట్ల వివక్షత చూపించకూడదని, తెలియజేసినారు, ఇక్కడ పరిశీలించిన వసతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కి నీలకంఠారెడ్డి, దృష్టికి తీసుకుని వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మరియు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అనుమతితో జనవరి 15 2026తారీకు లోపు ఇక్కడ ఏ ఆర్ టి సెంటర్ ప్రారంభించడం జరుగుతుందని ఈ ఆర్ టి సెంటర్ ఏర్పాట్లు కొన్ని మౌలిక వసతుల ను ఫర్నిచర్ ను హెల్ప్ టి ఐ సమకూర్చారని హెల్ప్ టి ఐ బి. వి సాగర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ కె మహిళా చౌదరి, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ టిఐ పరాజక్ డైరెక్టర్ బి.వి.సాగర్ ఎం. ఈ. ఏ నాగార్జున, బాపట్ల జిల్లా దిశా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం. చైతన్య కుమార్, షేర్ఇండియా పిఓ ఎస్కే అమీన్ ఐసిటిసి కౌన్సిలర్ రమేష్, ఓబుల్ రెడ్డి, హెల్ప్ టి. ఐ ప్రోగ్రాం మేనేజర్ డి దుర్గా సురేంద్ర లింక్ వర్కర్స్ స్కెమ్ డి ఆర్ పి స్వరూప్ కుమార్ అద్దంకి హెల్ప్ టి ఐ ఔట్ ఇచ్ వర్కర్లు పి దుర్గా భవాని పి ఈ లు అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య ఆరోగ్య సిబ్బంది హెల్ప్ పాల్గొన్నారు....

## డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో దాతృత్వం చాటుకున్న వడ్లమూడి నాగేంద్ర బాబు

### -వడ్లమూడి దాతృత్వాన్ని అభినందించిన గ్రామస్తులు



**పామూరు, డిసెంబర్ 8, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి శేషయ్య (46) ఇటీవల గుండెపోటుతో చెన్నైలోని వైద్యశాలలో మరణించారు. శేషయ్య సతీమణి గొల్లపల్లి ఎలిశమ్మ రోజువారి కూలీగా పని చేసన్తూ జీవనం సాగిస్తున్నారు. ఎలిశమ్మ భర్త గొల్లపల్లి శేషయ్య గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో వారి కుటుంబానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో విఎన్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు 50 వేల రూపాయల నగదును ఎలిశమ్మ కు వడ్లమూడి నాగేంద్రబాబు సన్నిహితులు , వడ్లమూడి ప్రతినిధి మన్నెం వెంకటస్వామి,సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసాపురం



టిడిపి నాయకులు మద్దిశెట్టి రవిశంకర్, మోపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, విఎన్ఆర్ మేనేజర్లు సయ్యద్ బాబు, ఈర్ల ఏడుకొండలు, మోపాడు టిడిపి నాయకులు యరశింగ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన రమణయ్య

### వెంగళాయ పల్లి పాఠశాల ఉపాధ్యాయుడికి కలెక్టర్ రాజబాబు సహా ఉన్నతాధికారుల అభినందనలు

### ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ యోగా పోటీల్లో మెరిసిన రమణయ్య ౹ జిల్లా పేరును దేశస్థాయిలో నిలబెట్టాలని కలెక్టర్ సూచన



**పామూరు/పీసీపల్లి, డిసెంబర్ 8, క్రైం కౌంటర్** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ యోగా పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయికి ఎంపికైన వెంగళాయపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు స్వర్ణ వెంకటరమణయ్యను జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా క్రీడా శాఖాధికారి రాజరాజేశ్వరి అభినందించారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి మాట్లాడుతూ



క్రమశిక్షణ, నిరంతర సాధన ఉన్నవారే జాతీయ స్థాయిలో ముందుకు సాగుతారని, రమణయ్య కూడా అదే దారిలో పయనిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ రాజబాబు దేశ స్థాయి వేదికపై కూడా తన ప్రతిభను చాటుకొని ప్రకాశం జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రీడా రంగంలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయికి ఎంపికైన రమణయ్యను అభినందిస్తూ మండల విద్యాశాఖ అధికారులు జి.సంజీవ్, ఆర్.శ్రీనివాసరావు, ఎంపీడీవో కృష్ణారావు, ఎంఆర్ఓ ఉష, ఉపాధ్యాయులు ఏసుబాబు, పోతులూరయ్య, నరసింహారెడ్డి, మాధవరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు యోగా పట్ల ఆసక్తి పెంచడంలో రమణయ్య చూపుతున్న కృషిని అధికారులు ప్రశంసించారు.

## సచివాలయంను తనిఖీ చేసిన జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి శ్రీనివాస్




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలములోని కొండముడుసుపాలెం గ్రామ సచివాలయంను మండల జి ఎస్ డబ్ల్యూఎస్ అధికారి పి. శ్రీనివాస్ సోమవారం సందర్శించారు.

## వంద పడకల ఈఎస్ఐ హాస్పిటల్.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** నెల్లూరు నగరంలో వంద పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ను గురించి నెల్లూరు ఎంపి వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి లోకసభలో సోమవారం అడిగిన ప్రశ్నలకు నెల్లూరులోనే హాస్పిటల్ ను ఏర్పాటుచేసేందుకుచర్యలనుతీసుకుంటున్నామని కేంద్రమంత్రి సుశ్రీ శోభా కారండ్లజే వెల్లడించారు. ఈ మేరకు ఆయన లిఖితపూర్వకంగా సమాధానం మీచ్చారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిందన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**పామూరు, డిసెంబర్ 8, క్రైం కౌంటర్** యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో బాలాజీ లాడ్జ్ లో జరిగింది. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కడియంపాడు గ్రామానికి చెందిన సుంకే వెంగబాబు 34 సంవత్సరాలు ఆదివారం రాత్రి లాడ్జిలో సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయినట్లు లాడ్జి ఓనరు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగా ఏఎస్ఐ జిలాని భాష లాడ్జి వద్దకు వచ్చి మృతిని రూములో శవమై ఉన్నాడు. పోలీసులు మృతుని బంధువు లకు సమాచారం ఇవ్వగా మృతుని కుటుంబ సభ్యులు సుంకే వెంగయ్య ఫిర్యాదు మేరకు లాడ్జి రూమును సోమవారం తలుపు పగలగొట్టి పరిశీలించారు. బంధువుల సమక్షంలో శవాన్ని కిందికి దించి పోస్టుమార్టం చేయుటకు కనిగిరి తలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జిల్లాని భాష తెలిపారు.

## ఏఎంసి చైర్మన్ ల సంఘం ఉపాధ్యక్షులుగా.. యారవ రమా శ్రీనివాస్ (కనిగిరి ఏఎంసీ చైర్మన్)

**పామూరు, డిసెంబర్ 8, క్రైం కౌంటర్** ఆంధ్ర ప్రదేశ్ ఏఎంసి చైర్మన్ ల సంఘం ఉపా అధ్యక్షులు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సమస్యలను తీర్చటంలో కృషి చేస్తామని అన్నారు.



## బేస్తవారిపేట బస్టాండ్‌లో జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ విద్యార్థినీల ధర్నా





క్రైమ్ కౌంటర్ న్యూస్ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలంలో ఉన్న %గ్లానూ% గర్ల్స్ స్కూల్ విద్యార్థినీలు బేస్తవారిపేట బస్టాండ్ వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహించారు.విద్యార్థినీలు తెలిపిన వివరాల ప్రకారం, గిద్దలూరు డిపోకు చెందిన గొల్లపల్లి రూట్ బస్సు సమయానికి రాకపోవడం, అలాగే తరచూ ఆలస్యంగా రావడం వల్ల పాఠశాలకు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

విద్యార్థినీలు మాట్లాడుతూ

బస్సు సమయానికి రాకపోవడం వల్ల ప్రతిరోజూ పాఠశాలకు ఆలస్యమవుతోందని, రోడ్డుపై ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని,భద్రతా సమస్యలు కూడా తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థినీల సమస్యలను తెలుసుకున్న స్థానికులు, తల్లిదండ్రులు కూడా ఘటనాస్థలానికి చేరుకుని వెంటనే బస్సు సర్వీసులు సక్రమంగా నడపాలని ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.

ధర్నా కారణంగా కొద్ది సేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యార్థినీలను నచ్చజెప్పి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థినీలు ధర్నా

# సైక్లింగ్ ట్రాక్‌లు

### మరోమారు కొత్తగా ప్రతిపాదనలు
### ఏడేళ్ల క్రితం బీచ్ రోడ్డు సహా నగరంలో ట్రాక్ ఏర్పాటుకు జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏల యత్నం
### పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చని వైనం



విశాఖపట్నంలో సైక్లింగ్ ట్రాక్‌లు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పచ్చదనంతో కళకళలాడే విశాఖలో పర్యావరణం కోసం సైకిళ్లను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. అయితే ఈ ప్రయోగం ఇక్కడ ఏడేళ్ల క్రితమే చేసి అధికారులు వైఫల్యం చెందారు. ఇటు వీఎంఆర్‌డీఏ, అటు జీవీఎంసీ చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు. అదొక్కటే కాకుండా బీచ్‌రోడ్డులో వీఎంఆర్‌డీఏ పార్కు నుంచి భీమిలి వరకూ బీచ్ కారిడార్‌లో సైక్లింగ్ ట్రాక్‌ను 27 కి.మీ. పొడవున ఏర్పాటుచేయాలని ఈ రెండు సంస్థలు ప్రతిపాదించాయి. అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం బీచ్ కారిడార్‌ను వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరిస్తే తప్ప ఈ మార్గంలో సైక్లింగ్ కోసం ఇరువైపులా ప్రత్యేక ట్రాక్ ఏర్పాటుచేసే అవకాశం లేదు. ఉన్న మార్గం మధ్యలోనే డివైడర్ పెట్టి, అందులో మొక్కలు వేసి, గ్రిల్స్ ఏర్పాటుచేశారు. రోడ్డుకు మూడు నుంచి నాలుగు అడుగుల విశాలమైన ఫుట్‌పాత్‌లు వేశారు. ఇప్పుడు ఆ మార్గాన్ని విస్తరించకుండా సైకిళ్ల కోసం మార్గం ఏర్పాటుచేస్తే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు, ప్రమాదాలు తప్పవు.

సిరిపురంలో కనిపించని సైకిల్ ట్రాక్

విశాఖపట్నం స్మార్ట్ సిటీలో భాగంగా వీఎంఆర్‌డీఏ సిరిపురంలో తన కార్యాలయం సమీపాన ఫ్యూజన్ ఫుడ్స్ హోటల్ పక్క నుంచి ఆకాశవాణి కేంద్రం వరకు ఎడమ వైపున సైకిల్ ట్రాక్‌ను 2018లో ఏర్పాటు చేసింది. 300 మీటర్ల పొడవు, ఏడు అడుగుల వెడల్పున ఆకుపచ్చ రంగు రోడ్డుపై పూసి, దానిపై సైకిల్ బొమ్మలను వేసింది. దానినే 'సైకిల్ ట్రాక్'గా ప్రచారం చేశారు. ఆ తరువాత జీవీఎంసీ కమిషనర్‌గా పనిచేసిన హరినారాయణ బీచ్ రోడ్డులో సైకిళ్లు తొక్కడం అలవాటు చేయాలని 100 కొత్త సైకిళ్లను కొని నాలుగు ప్రాంతాల్లో పెట్టి ఆసక్తి కలిగిన వారికి ఉచితంగా వాటిని ఇవ్వడం ప్రారంభించారు. కాళీమాత ఆలయం, పాండురంగాపురం, వైఎంసీఏ ప్రాంతాల్లో ఒక్కోచోట 25 సైకిళ్లకు అందుబాటులో ఉంచారు. పేర్లు నమోదు చేసుకుంటే సైకిళ్లను తొక్కడానికి ఇచ్చేవారు. ఆ ముచ్చట కూడా మూన్నాళ్లగానే మారింది. ఆ 100 సైకిళ్లు ఏమయ్యాయో కూడా తెలియదు. సైకిళ్లను ప్రోత్సహిస్తున్నామని చెప్పడానికి జీవీఎంసీ కమిషనర్లు ఆశీల్‌మెట్టలో సంపత్ వినాయకుడి ఆలయం సమీపానున్న బంగ్లా నుంచి జీవీఎంసీ కార్యాలయానికి ప్రతి సోమవారం సైకిల్‌పై వచ్చేవారు. ఈ ముచ్చట్లన్నీ తీరిపోయాయి. ఇప్పుడు మళ్లీ కొత్త సైకిళ్లను కొనడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం. హెడ్మాస్టర్ పేట తిరుపతి రెడ్డి





పామూరు, డిసెంబర్ 8, క్రైం కౌంటర్ విద్యార్థులు కష్టపడి చదివి స్కూలుకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు పేట తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మీ నరసాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పేట తిరుపతిరెడ్డి అధ్యక్షతన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ చల్లా శ్రీమాన్య ఆర్థిక సహాయంతో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం ఎంతో గొప్ప విషయమని పేట తిరుపతిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు . స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులపై అవగాహన కల్పించడం వాతావరణ కాలుష్యాన్ని, తగ్గించేందుకు మొక్కలు నాటడం ,ప్లాస్టిక్ పై అవగాహన కల్పించడం, విద్యాభివృద్ధికి పాటుపడడం, వంటికార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ని పలువురు అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ ఖాదర్ వలీ ,షేక్ ఖాజా హుస్సేన్, ఏవి సుబ్బరాజు ,పి గాయత్రి, పి శోభకుమారి,జి జ్యోతిలక్ష్మి, ఎస్కే ఖాజా మస్తాను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


## అయ్యప్ప భక్తులకు అన్న వితరణ.(అమరావతి లేఔట్ సభ్యులు)





పామూరు, డిసెంబర్ 8, క్రైం కౌంటర్ పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో సోమవారం అమరావతి లేఅవుట్ సభ్యులు తిరువీధి జనార్ధన్ రావు, అల్లు శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, ఎంసీఏ శ్రీనివాసులు, దిండు మాల్యాద్రి, సుంకే మోహన్, యారసింగ్ రాంబాబు , మిరియం రామారావు ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులకు అన్న వితరణను ఏర్పాటు చేస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ చైర్మన్ గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్య లు తీర్థప్రసాదాలను, స్వామి వారి చిత్రపటాన్ని వారికి అందజేశారు.

## కదంతొక్కిన ఉక్కు నిర్వాసితులు కుటుంబాలతో పాల్గొన్న నిరుద్యోగులు



ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 8 తమకు ఉపాధి కల్పించాలని, లేకుంటే వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో స్టీల్‌ప్లాంటు నిర్వాసిత నిరుద్యోగులు సోమవారం భారీ ఎత్తున ధర్నా చేశారు. ప్లాంటు ప్రధానగేటు ముందు ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ బైఠాయించారు. తొలుత ప్లాంటు కొవ్వాత్తుల జంక్షన్ వద్ద ఉదయం 8 నుంచి 9 గంటల వరకూ ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అక్కడ నుంచి ర్యాలీగా ప్రధాన గేటు వద్దకు చేరుకున్నారు. నిర్వాసిత నిరుద్యోగులకు స్టీల్‌ప్లాంటు మిగులు భూముల్లో ఎకరా చొప్పున ఇవ్వాలని, వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు జీవన భృతి చట్టాన్ని అమలు చేస్తూ నెలకు రూ.25 వేల వంతున చెల్లించాలని పెద్దఎత్తున నినదించారు. అగనంపూడి, వడ్లపూడి, అప్పికొండ, పెదగంట్యాడ, నెలిముక్కు, గంగవరం తదితర ప్రాంతాల నుంచి భారీఎత్తున నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులతో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలో నిర్వాసిత నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని ప్రకటించారు.

న్యాయం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి..

స్టీల్‌ప్లాంటు కోసం సర్వం కోల్పోయిన నిర్వాసితులకు తీరని అన్యాయం జరిగిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. నిర్వాసితుల ధర్నాకు మద్దతు తెలిపిన పలు రాజకీయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నలభై ఏళ్లుగా నిర్వాసితులు ఉపాధి కోసం ఆశతో ఎదురుచూస్తున్నా, న్యాయం జరగలేదన్నారు. నిర్వాసితుల గోడును రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అర్థం చేసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ధర్నాలో నిర్వాసిత నాయకులు పితాని భాస్కరరావు, ఉమ్మిడి అప్పారావు, దేముడు, వంశీకృష్ణ, జగన్, రమణ, రాజకీయ నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, మంత్రి రవి, కోమటి శ్రీనివాసరావు, జెర్రిపోతుల ముత్యాలు, గవర వెంకటరమణ, ప్రియాంక, గాయత్రీదేవి, కార్మిక నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్, ఎన్.రామారావు, పరంధామయ్య పాల్గొన్నారు.

రాజకీయ ప్రసంగాలను అడ్డుకున్న నిర్వాసితులు....

ధర్నాకు సంఘీభావం తెలిపిన కొంతమంది నాయకులు రాజకీయ విమర్శలు చేయడంతో నిర్వాసితులు వద్దని అడ్డుకున్నారు. కేవలం నిర్వాసితుల గురించి మాట్లాడాలని, రాజకీయాలు వద్దని గట్టిగా కేకలు వేయటంతో వారు ప్రసంగాలు ఆపేశారు. నిర్వాసితులకు అండగా ఉంటామని, పోరాటాల్లో పాల్గొంటామని ప్రకటించారు.

నిర్వాసితులను నిర్లక్ష్యం చేయటం తగదు..మాజీ మంత్రి

ఉక్కు నిర్వాసితులను యాజమాన్యం, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తగదని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. నిర్వాసితులకు ఇంత అన్యాయం జరుగుతుందని నాడు అనుకోలేదని, మంచి జరుగుతుందని భావించామని వ్యాఖ్యానించారు. తన వయస్సు సహకరించినంత వరకు ఉక్కు నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఉద్యమిస్తానని పేర్కొన్నారు.

భారీ పోలీస్ బందోబస్తు

నిర్వాసితుల ధర్నా నేపథ్యంలో సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. సౌత్ పరిధిలోని అన్ని స్టేషన్‌ల నుంచి సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

## కాపు, బీసీ భవనాల నిర్మాణానికి సహకరిస్తా

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 8 కాపు, బీసీ భవనాల నిర్మాణాలను తాను పూర్తిగా సహకరిస్తానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక నగరంలోని బీ.క్యాంపులో కాపు, బీసీ భవనాల నిర్మాణానికి మంత్రి టీజీ భరత్ పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 సంవత్సర కాలంలో ఉన్న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కాపు, బీసీ భవనాల నిర్మాణాలకు చర్యలు చేపట్టిందని, నిదులు కేటాయించి నిర్మాణాలను పునాది స్థాయికి తీసుకొచ్చిందన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పనులను అర్ధాంతరంగా ఆపేయడం, నిధులు కేటాయించకపోవడంతో కాపు, బీసీల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. 2024 ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో దట్టమైన చెట్ల పొదలు, గుంతలతో ఉందని, అప్పుడే వారికి రెండు భవనాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వాగ్దానం ఇచ్చామన్నారు. హామీ మేరకు కాపు భవన నిర్మాణానికి రూ.1.50 కోట్లు, బీసీ భవన నిర్మాణానికి రూ.2 కోట్లు, టీజీవీ సంస్థల ద్వారా నిధులు కేటాయించి 8 నెలల్లో కాంట్రాక్టర్ ప్రభాకర్ ద్వారా నాణ్యతతో కూడిన పనులతో పార్కింగ్ ప్రదేశంతో సహా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలో సుస్థిర పాలన సాగుతోందని, సుస్థిర పాలనతో అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుశేన్, కాపు, జనసేన జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు, నగర బలిజ సంఘం గౌరవాధ్యక్షులు పత్తి ఓబులయ్య, రామస్వామి, అధ్యక్షుడు గాండ్ల లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ప్రధాన సలహాదారుడు సోమశేఖర్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్ కుమార్, నాయకులు నారాయణ రెడ్డి, రామకృష్ణ, సహదేవుడు, కుళ్లాయప్ప, ప్రకాశ్ బాబు, రామిరెడ్డి, బీసీ సంఘం నాయకుడు నక్కలమిట్ట శ్రీనివాసులు, రాంబాబు ఉన్నారు.

# సినిమా



## ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన బ్యూటీ.

2024కు త్వరలోనే గుడ్ బై చెప్పనున్నాం. ఇక ఈ ఏడాది సినిమా ఇండస్ట్రీలో చాలా సంఘటనలు జరిగాయి. ఊహించని విధంగా కొంతమంది పెళ్లి చేసుకున్నారు. అలాగే ఇంకొంతమంది విడాకులు తీసుకున్నారు. ఇంకొంతమంది ప్రేమలో పడ్డారు. అదేవిధంగా మరికొంతమంది భామలు స్టార్ డమ్ కూడా తెచ్చుకున్నారు. ఇక కొంతమంది ఈ ఏడాది సినిమాలు చేయకుండా ఉండిపోయారు. మరికొంతమంది వరుస సినిమాలతో దూసుకుపోయారు. ఇక ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన టాలీవుడ్ హీరోయిన్ ఎవరో తెలుసా.? ఆమె చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కానీ ఒక్క సినిమా కూడా విజయం సాధించలేదు అదే విశేషం.. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.?ఆమె పేరు ప్రస్తుతం టాలీవుడ్ లో మారు మ్రోగుతుంది. ఏ స్టార్ హీరో సినిమా చూసిన ఆమె కనిపిస్తుంది. అలాగే యంగ్ హీరోల సినిమాలకు కూడా ఆమె మొదటి ఛాయిస్ అవుతుంది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల. కన్నడ భాష నుంచి వచ్చిన ఈ తెలుగమ్మాయి.. తెలుగులో పెళ్ళిసందడి అనే సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత రవితేజ ధమాకా సినిమాతో హిట్ అందుకుంది. ఇక తెలుగులో మహేష్ బాబులాంటి స్టార్ హీరోలతోనూ నటించింది. ఇటీవలే పుష్ప 2లో స్పెషల్ సాంగ్ లోనూ అదరగొట్టింది.ఇక ఈఏడాది తెలుగులో ఎక్కువ సినిమాలు చేసిన హీరోయిన్ గా నిలిచింది శ్రీలీల. రష్మిక మందన్న ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసింది కానీ ఆమె తెలుగుతో పాటు హిందీలో కూడా నటించింది. కానీ తెలుగులో ఎక్కువ సినిమాలు చేసింది మాత్రం శ్రీలీలనే.. ఈ ఏడాది మొదట్లో రాబిన్‌హుడ్ అనే సినిమా చేసింది. నితిన్ హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆతర్వాత జూనియర్ అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక చివరిగా మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ హీరోగా నటించిన మాస్ జాతర సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపలేకపోయింది.





## మీ జీవక్రియ శక్తిని 10 రెట్లు పెంచే గ్రీన్ టీ.

ఉదయం ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వలన అప్రమత్తత పెరుగుతుందా? లేదా రాత్రి భోజనం తర్వాత తాగితే జీర్ణక్రియకు సహాయపడుతుందా? గ్రీన్ టీలోని కెఫిన్ మరియు కాటెచిన్స్ కలయిక జీవక్రియను పెంచడానికి, కొవ్వును తగ్గించడానికి సహాయపడుతుంది. అయితే, సరైన సమయంలో తాగడం ద్వారా దాని పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. ఉదయం మరియు సాయంత్రం తీసుకున్నప్పుడు గ్రీన్ టీ యొక్క ప్రభావాలలో ప్రధాన తేడాలు ఏమిటో తెలుసుకుందాం.

3. గ్రీన్ టీ ప్రభావాలపై సమయం ఎలా ప్రభావం చూపుతుంది?

గ్రీన్ టీలో ఉండే కెఫిన్ మరియు ఎల్-థియానైన్ కలయిక జీవక్రియను పెంచడానికి, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. అయితే, రోజులోని సమయాన్ని బట్టి దీని ప్రభావం మారుతుంది.

ఉదయం గ్రీన్ టీ తాగడం వలన కలిగే ప్రభావాలు:

కెఫిన్ మరియు ఎల్-థియానైన్ కలయిక వలన చురుకుదనం పెరుగుతుంది. రోజులోకి మారుతున్నప్పుడు సులభంగా దృష్టి కేంద్రీకరించడానికి ఇది సహాయపడుతుంది.

ఉదయం భోజనంతో పాటు తీసుకుంటే ఇన్సులిన్ పీక్ తగ్గే అవకాశం ఉంది.

సులభమైన జీర్ణక్రియ: సాధారణంగా జీర్ణవ్యవస్థ రోజులో ముందుగానే మరింత చురుకుగా ఉంటుంది కాబట్టి, జీర్ణక్రియ ప్రతిస్పందన సులభంగా ఉంటుంది.

చురుకైన పగటిపూట కొవ్వు ఆక్సీకరణ పై సహాయక ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది.

సాయంత్రం గ్రీన్ టీ తాగడం వలన కలిగే ప్రభావాలు:

ఇది కొందరికి ఆహ్లాదకరంగా, శాంతపరిచే ప్రభావం కలిగిస్తుంది.

సాయంత్రం భోజనం తర్వాత పోస్ట్-ప్రాండియల్ గ్లూకోజ్ తగ్గే అవకాశం ఉంది (వ్యక్తిగత జీవక్రియను బట్టి మారుతుంది).

రాత్రి భోజనం తర్వాత బద్ధకం లేదా ఉబ్బరం అనుభవించే వ్యక్తులకు ఓదార్పునిస్తుంది.

కెఫిన్ పట్ల సున్నితత్వం ఉన్నవారికి లేదా సక్రమంగా నిద్ర లేని వారికి నిద్రకు భంగం కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

4. ఉదయం సాయంత్రం గ్రీన్ టీ కీలక తేడాలు

గ్రీన్ టీ యొక్క విభిన్న ప్రభావాలు న్యూరోలాజికల్, జీవక్రియ మరియు జీర్ణక్రియ ప్రతిస్పందనల ఆధారంగా విభజించబడ్డాయి.

శక్తి ప్రతిస్పందన

కెఫిన్ %ూ%-థియానైన్ కలయిక ద్వారా అప్రమత్తత మానసిక దృష్టికి మద్దతు ఇస్తుంది.మొదట్లో ప్రశాంతంగా అనిపించవచ్చు, కానీ సున్నితత్వం ఉన్నవారిలో నిద్రకు అంతరాయం కలిగించవచ్చు.

జీవక్రియ ప్రభావాలుఅల్పాహారంతో తీసుకున్నప్పుడు గరిష్ట ఇన్సులిన్ ప్రతిస్పందనను తగ్గించవచ్చు.కొన్ని సందర్భాలలో భోజనం తర్వాత గ్లూకోజ్‌ను తగ్గించవచ్చు, ఇది వ్యక్తిగత జీవక్రియపై ఆధారపడి ఉంటుంది.

జీర్ణ సౌకర్యం..

జీర్ణవ్యవస్థ చురుకుగా ఉన్నందున జీర్ణక్రియ సులభం.

రాత్రి భోజనం తర్వాత బరువుగా అనిపిస్తే ఉపశమనం కలిగించవచ్చు.

కెఫిన్ ప్రమాదం..

కార్టిసాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయం సులభంగా నిర్వహించబడుతుంది.

ఆలస్యంగా తీసుకుంటే ఆందోళన లేదా నిద్రకు భంగం కలిగించే అవకాశం ఎక్కువ.

మొత్తం అనుకూలత

స్థిరమైన ప్రయోజనాల కోసం క్రమబద్ధమైన ఉదయం అలవాటుగా బాగా పనిచేస్తుంది.

కెఫిన్ సున్నితత్వం తక్కువగా ఉంటే సాయంత్రం తీసుకోవడానికి అనుకూలం, కానీ నిద్రకు దగ్గరగా తీసుకోవడం మంచిది కాదు.

గ్లూకోజ్ స్థాయిలు

ఆహారంతో కలిపినప్పుడు సమతుల్య రక్త-గ్లూకోజ్ నమూనాలకు మద్దతు ఇస్తుంది.

భోజనం తర్వాత చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది.

5. గ్రీన్ టీ తాగడానికి సరైన సమయం

మీ శరీర స్పందన, భోజనం సమయం, మరియు నిద్ర లయకు కెఫిన్ పట్ల మీ సున్నితత్వం ఆధారంగా గ్రీన్ టీ తాగడానికి సరైన సమయాన్ని నిర్ణయించుకోవాలి.

ఉత్తమ సమయం (ఉదయం): చాలా మందికి, ఉదయం తీసుకోవడం జీవక్రియ మరియు అభిజ్ఞా నమూనాలతో సహజంగా సరిపోతుంది. ఉదయం తీసుకోవడం నిద్రకు భంగం కలిగించే సంభావ్యతను కూడా తగ్గిస్తుంది.

సాయంత్రం తీసుకోవడం: మీరు తక్కువ కెఫిన్ లేదా పాక్షికంగా డీకెఫిన్ చేయబడిన రకాన్ని ఎంచుకుంటే, రాత్రి భోజనం తర్వాత ఒక వెచ్చని, తేలికపాటి పానీయాన్ని ఆస్వాదించాలనుకుంటే సాయంత్రం తీసుకోవచ్చు.

చిట్కా: మీరు నిద్రతో తరచుగా ఇబ్బంది పడుతుంటే, మీ గ్రీన్ టీ తీసుకునే సమయాన్ని రోజులో ముందుగా మార్చుకోవడం మంచిది. నిద్రవేళకు దగ్గరగా తీసుకోవడం నిద్రలేమి, అశాంతి లేదా నిద్రాభంగం ప్రమాదాన్ని పెంచుతుంది.

ముగింపు: స్థిరమైన జీవక్రియ మరియు అభిజ్ఞా ప్రయోజనాలను పొందాలనుకుంటే, నిద్రకు భంగం కలగకుండా చూసుకోవడానికి ఉదయం గ్రీన్ టీ తీసుకోవడం చాలా స్థిరమైన ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

6. గ్రీన్ టీని ఎలా తయారు చేయాలి ఎంత తీసుకోవాలి

తయారు చేసే విధానం:నీటిని పూర్తిగా మరిగించకుండా, సుమారు 70 నుండి 80 డిగ్రీల సెల్సియస్ వరకు వేడి చేయాలి.ఒక కప్పు లేదా ఇన్ఫ్యూజర్‌లోకి ఒక టీస్పూన్ గ్రీన్ టీ ఆకులు లేదా ఒక టీ బ్యాగ్ వేయాలి.వేడి నీటిని టీపై పోసి, 2 నుండి 3 నిమిషాలు నానబెట్టాలి. మీరు ఎంత స్ట్రాంగ్‌గా ఇష్టపడతారో దాన్ని బట్టి సమయాన్ని సర్దుబాటు చేయవచ్చు.ఆకులను వడకట్టండి లేదా టీ బ్యాగ్‌ను తొలగించండి. బ్యాగ్‌ను గట్టిగా పిండవద్దు, అలా చేస్తే పానీయం రుచి చేదుగా మారుతుంది.

రోజుకి ఎంత తాగాలి?..

రోజుకు 3-5 కప్పుల (సుమారు 240 మి.లీ చొప్పున) గ్రీన్ టీ తాగడం వలన గుండె జబ్బులు, మధుమేహం మరియు కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయి.ఈ మొత్తం సురక్షితమైన కెఫిన్ పరిమితులను (కప్పుకు 22-40 ) మించకుండా యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. 8 కప్పులకు మించి తాగడం వలన నిద్రలేమి వంటి దుష్ప్రభావాలు కలగవచ్చుబీ కెఫిన్ సున్నితత్వం ఆధారంగా సర్దుబాటు చేసుకోవాలి.

## తొలి టీ20లో భారత్ గెలవాలంటే రవిచంద్రన్ అశ్విన్ సూచించిన ఐదుగురు ఆటగాళ్లు ఈ విధంగా..!

సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్ కోసం టీమిండియా సిద్ధమైంది. ఈ సిరీస్ తొలి మ్యాచ్ మంగళవారం కటక్ వేదికలో జరుగుతుంది. ఇరు జట్లు పూర్తిగా సిద్ధమై ఉన్నాయి.ఈ సిరీస్‌లో భారత్ కాంబినేషన్‌పై రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన అభిప్రాయం ప్రకారం, టీ20 ప్రపంచకప్ 2026 కోసం సరైన జట్టును ఈ సిరీస్‌లోనే సెట్ చేసుకోవాలి. సౌతాఫ్రికాతో విజయం సాధించాలంటే ఐదుగురు కీలక ఆటగాళ్లను తుది జట్టులో తప్పక ఆడించాలి అని అశ్విన్ సూచించారు."శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో సంజూ శాంసన్ మూడో స్థానంలో ఆడుతాడా? ఇది ఇంకా సందేహంగా ఉంది. ఫస్ట్ డౌన్‌లో సూర్య లేదా తిలక్ వర్మను ఆడించవచ్చు. సంజూను మూడో స్థానంలో ఆడించాలి, కానీ శుభ్‌మన్ గిల్ రాకతో అతనికి అవకాశాలు తక్కువయ్యాయి. గతంలో ఓపెనర్ కమ్ కీపర్‌గా రాణించిన సంజూ జట్టులో స్థానం పొందడంలో సమస్య ఎదుర్కొన్నాడు," అని అశ్విన్ పేర్కొన్నారు.అతను చెప్పినట్లుగా, ఓపెనర్‌గా గిల్ ప్రవేశంతో, మిడిలార్డర్‌లో ఆడే వికెట్ కీపర్ కమ్ ఫినిషర్ భారత జట్టుకు అవసరం. ఈ సిరీస్ ద్వారా భారత బ్యాటింగ్ లైనప్ స్పష్టత పొందుతుందని అశ్విన్ భావిస్తున్నారు. మరోవైపు, సౌతాఫ్రికా జట్టులో పెద్ద ప్రమాదకర ఆటగాళ్లు లేరు. కుల్దీప్, వరుణ్, బుమ్రా వంటి స్టార్ బౌలర్లు ఆ జట్టులో లేరు.భారత్‌కు కూడా ఈ సిరీస్ కీలకమైనది. టీమ్ కాంబినేషన్‌ని నిర్ణయించుకోవాలి. ఇప్పటికే కొంతమేర ప్రయోగాలు జరిగాయి. టీ20 జట్టులో స్థిరత్వం ముఖ్యమైన అంశం. అర్ష్‌దీప్ సింగ్ జట్టులో కొనసాగించాలా లేదా అనేది కూడా తేల్చుకోవాల్సిన ప్రశ్న. అశ్విన్ అభిప్రాయం ప్రకారం, అతన్ని ఆడించాలి. వరుణ్, కుల్దీప్ ఇద్దరినీ కలిసి ఆడించగలమో చూడాలి. అవసరమైతే మూడో పేసర్‌ను చేర్చాలి. లేకపోతే బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా కాంబినేషన్ మంచి ప్రభావం చూపుతుందని అశ్విన్ చెప్పారు.అశ్విన్ మాట్లాడుతూ, ఈ బౌలింగ్ లైన్ ద్వారా ప్రత్యర్థి స్కోర్‌ను సరిగా ఆల్‌ఔట్ చేయగల సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. తొలి మ్యాచ్‌లో ఈ బౌలింగ్ లైన్‌ను చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అశ్విన్ తెలిపారు. అంతే కాకుండా, వరుణ్ చక్రవర్తి యొక్క అసలు టాలెంట్‌ను టీ20 ప్రపంచకప్ వరకు రహస్యంగా ఉంచడం మంచిదని సూచించారు.




## గిల్‌కు స్వీట్ వార్నింగ్ ఇచ్చిన ఇర్ఫాన్ పఠాన్

భారత్, సౌతాఫ్రికా టీ20 సిరీస్‌కు మంగళవారం నుంచి తెరలేవనుంది. తొలి మ్యాచ్ కటక్ వేదికగా రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. వన్డే సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న టీమిండియా.. ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఇక గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ , హార్దిక్ పాండ్యా.. ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్.. భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కీలక సూచన చేశాడు.

మెడనొప్పితో దక్షిణాఫ్రికాతో రెండో టెస్టు, వన్డే సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. టీ20 సిరీస్ ఆడనున్నాడు. ఇటీవల బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ నిరూపించుకున్న అతడు.. జోరుగా ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇలాంటి సమయంలో రీఎంట్రీ ఇస్తున్న గిల్.. టీ20 ప్రపంచకప్ 2026 ముందు జట్టులో సుస్థిర స్థానంలో సంపాదించాలంటే ఈ సిరీస్‌లో తప్పకుండా రాణించాలని పఠాన్ సూచించాడు. లేకపోతే.. జట్టులో చోటు కష్టమని హెచ్చరించాడు.

"వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అతడు మూడు ఫార్మాట్లు ఆడే సత్తా ఉన్న ఆటగాడు. టీ20ల్లో అతడి సామర్థ్యం ఏంటో ఐపీఎల్‌లో మనమంతా చూశాం. తనను తాను నిరూపించుకునేందుకు సౌతాఫ్రికాతో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ గిల్‌కు మంచి ఛాన్స్. అయితే శుభ్‌మన్‌పై కొంత ఒత్తిడి ఉంటుంది. కానీ అతడు దాన్ని అధిగమించగలడు. ఈ సిరీస్‌లో అతడు రాణిస్తాడని ఆశిస్తున్నా" అని ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యానించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కటక్ వేదికగా మంగళవారం రాత్రి 7 గంటలకు తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది.

భారత్, దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ షెడ్యూల్

తొలి టీ20: డిసెంబర్ 09 - కటక్

రెండో టీ20: డిసెంబర్ 11 - ముల్లాన్‌పూర్

మూడో టీ20: డిసెంబర్ 14 - ధర్మశాల

నాలుగో టీ20: డిసెంబర్ 17 - లక్నో

ఐదో టీ20: డిసెంబర్ 19 - అహ్మదాబాద్



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com